దేవదాస్ నవలను శరత్‌బాబు సినిమా కోసం రాయలేదు. కాని, అది తెలుగు సినిమాను రకరకాలుగా ప్రభావితం చేసి ప్రేక్షకుల దృక్పథాన్ని మార్చివేసింది. దేవదాస్‌ను మళ్ళీ మళ్ళీ రకరకాలుగా మార్చి సినిమా తీయాలనే ఉద్దేశంపై హాస్య రచన యిది.




"ఒసే తాయారూ! తాయారూ!" గట్టిగా పిలుస్తూ యింట్లోకొచ్చాడు వెంకటశాస్త్రి.

"ఏమిటండీ ఏం కొంప మునిగిపోయిందని యింటికొస్తూనే ఆ గావుకేకలు?" విసుక్కుంది తాయారు.

"నీకొక విశేషం చెబుదామని."

"ఏమిటండీ ఆ విశేషం" అంది కుతూహలంగా.

దేవదాసు సబ్జక్టు మీద నేనొక సినిమా తీసి ఆడించాలనుకొంటున్నా." మెల్లగా చెప్పాడు వెంకటశాస్త్రి "వెంకటశాస్త్రికి దేవదాసుమీద చెప్పలేనంత మోజువుంది

"హె... హేమిటి... మీరు సినిమా తీయడమా? హ...హ్హా... హ్హా....హ్హా.... పట్టపగలే కలలగంటున్నారేమిటి" అంది తాయారు నవ్వుతూనే.

"అలా నవ్వుతావేవిటే, నేనంటే అంత చులకనగా వుందా? కథ చెబుతాను కూర్చో" అన్నాడు వెంకటశాస్త్రి.

"సర్లెండి మీ కథ తర్వాత వింటాగాని నాకిప్పుడు వంట పని వుంది" అంటూ లోనికి పోయింది తాయారు.

తాను తీయబోయే సినిమా గురించి ఆలోచనలో పడ్డాడు వెంకటశాస్త్రి.

* * *

తన సినిమా ప్రివ్యూకి పెద్దలందర్నీ ఆహ్వానించాడు వెంకటశాస్త్రి. సినిమా మొదలయ్యింది. దేవదాస్ అవసానదశలో వుంటాడు. నోటి నిండా, బట్టల నిండా రక్తం. తర్వాత దీపం ఆరిపోతుంది. దేవదాస్ చచ్చిపోతాడు. ఆ విషయం తెలిసిన పార్వతి పరుగెత్తుకెళ్ళి తలుపుల్ని

సులభ వాయిదాల
పొదుపు పథకంలో
చేరండి!
లక్షల విలువయిన
బహుమతులు
పొందండి!!
జయప్రద
ఫైనాన్స్ సిండికేట్
మెయిన్‌రోడ్, రాజమండ్రి-1

'వనితా జ్యోతి'
చదవండి.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగము చిన్నదై అవపుర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.
డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడివద్ద, తెనాలి.

[illegible] ఆం-17

వాడండి ముఖ్యంగా ...
SEALED PACKING 10 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs.: SEENU & CO., MADRAS-21

గుద్ది క్రిందపడి స్పృహ కోల్పోతుంది.

తరువాత సీన్‌లో దేవదాస్ శరీరం నుండి జ్యోతి పైకి లేస్తుంది. అది అతని ఆత్మ. అది అస్పష్టంగా, తెల్లగా పొగలాగ ఏదో ఆకారంలాగ మారుతుంది. పైకి లేచిన పొగంతా 'దేవదాసు దయ్యమయ్యాడు' అనే పేరుగా మారుతుంది సరిగ్గా అదే సమయంలో భయంకరమైన మ్యూజిక్. వెంటనే నక్క అరుపులు. నక్క అరుపులు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌లా వినబడుతుంటే టైటిల్స్ అన్నీ వస్తాయి. "కథ, నిర్మాత వెంకటశాస్త్రి" అని తన పేరు తెరపైన కనబడేసరికి పొంగిపోయాడు వెంకటశాస్త్రి. "ఓహో ఓహో" అని సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు కొందరు టైటిల్స్‌ని మెచ్చుకుంటూ.

పెద్ద ఊడల మర్రిమీద కూర్చొని వుంటుంది దేవదాసు ఆత్మ. "పారూ.... నా పారూ.... నిన్ను విడిచి నేను బ్రతకలేను పారూ నీ దగ్గరకే వస్తున్నా" అంటాడు దేవదాసు (ఆత్మ).


"ఆ దేమిటోయ్ చచ్చాడుగా! మళ్ళీ బతకలేను అంటాడేమిటి?" అన్నారెవరో వెనుక సీట్లో.

తర్వాత సీన్లో పార్వతి యిల్లు చూపిస్తారు. పార్వతి పడుకున్నగదిలో పార్వతి తప్ప యింకెవరూ వుండరు. గోడ గడియారం 12 గంటలు కొడుతుంది. దూరంగా నక్క అరుపు వినబడుతుంది. డోర్ కర్టెన్స్. విండో కర్టెన్స్ రెపరెపలాడతాయి. లైట్లు ఆరి వెలుగుతాయి: పార్వతి గది తలుపు సడెన్‌గా తెరుచుకుంటుంది. మంచం మీద పడుకున్న పార్వతి ఉలిక్కిపడి లేస్తుంది. అటూ యిటూ చూస్తుంది. ఏమీ కనబడదు. ముఖం మీది చెమటను కొంగుతో తుడుచుకొంటుంది. అంతలో ఒక మూల నుంచి "పారూ.... పారూ" అని పిలుపు వినిపిస్తుంది. అటు చూస్తుంది పార్వతి. దేవదాస్ కనబడతాడు "హాయ్ దేవదా!" అంటూ చేతులు చాచుకొని పరిగెడుతుంది. ఆమె చేతులకి దేవదాస్ తగలడుకాని ముక్కుకి గోడ తగులుతుంది. "అబ్బా!" అని ముక్కు తడుపుకొంటుంది పార్వతి. "దెబ్బ తగిలిందా! నొప్పిగా వుందా!" అంటూ పాట పాడి డాన్స్ చేస్తారు దేవదాస్, పార్వతులు. ఆ పాటకి హాల్‌లో ఈలలు వినిపించాయి. "ఓహో! ఫైన్‌గా వుంది" అంటూ కామెంట్స్ వినిపించాయి.

"దేవదా! నీవు చచ్చిపోలేదా! బతికే వున్నావా దేవదా" అంటుంది పార్వతి పాట అయిపోయాక.

"లేదు పారూ, నేను చచ్చిపోయాను ఇప్పుడు నువ్వు చూసేది నా ఆత్మని తీరని కోర్కెలతో మరణించేవారి ఆత్మలు ఈ లోకాన్ని విడిచిపెట్టి వెళ్ళవు. అవి తమ కోర్కెల సాధనకై కృషిచేస్తాయి నేను నిన్ను నాదాన్నిగా చేసుకోవాలన

## మిమిక్రీ మిత్రులు



### ఈర్లపాటి ప్రభాకరరావు

వీరు 1949వ సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా మునిపల్లె గ్రామంలో జన్మించారు. భీమవరం DNR కళాశాలలో పట్టభద్రులయ్యారు. ఉభయ గోదావరి జిల్లాలలో అనేక ప్రదర్శనలిచ్చారు. వీరు ప్రస్తుతం ఏలూరులో జిల్లా ట్రెజరీ ఆఫీసులో అక్కౌంటెంటుగా పనిచేస్తున్నారు. వీరి ప్రదర్శనలలో ముఖ్యాంశములు "సుడిగుండాలు" లో అక్కినేనిగారి అనుకరణ. "దేవదాసు". "గూఢచారి 116" లో కృష్ణగారి నటనానుకరణ, NTR గారి సాంఘిక, పౌరాణిక చిత్రాలనుంచి కొన్ని ఘట్టాలు ప్రదర్శించుట. వీరు మిమిక్రీతోబాటు "మైమ్", "వెంట్రిలాక్విజం" ప్రదర్శిస్తారు. కొందరు ప్లేబాక్ గాయకులను అనుకరిస్తారు.

పరిచయకర్త:

— నేరెళ్ళ లక్ష్మణరావు

కున్నాను నా కోరిక ఫలించలేదు. అందుకే నేను నిన్ను విడువలేక ఇలా వచ్చాను పారూ.... ఇప్పుడు నాకు శరీరం లేదు. నీ కంటికి కనిపిస్తాను గాని నన్ను స్పృశించలేవు. అందుకే నాకోసం పరిగెత్తినపుడు నీ ముక్కు గోడకి తగిలింది."

"అదా సంగతి" అని తన ముక్కుని తడిమి చూసుకొంటుంది పార్వతి. "అయితే దేవదా నేను నిన్ను తాకే అవకాశం లేదా ఒకరి నొకరు చూసుకోవడం తప్ప."

"ఎందుకులేదు. నేను నీ భర్త శరీరాన్ని ఆవహిస్తాను. అప్పుడు నేను నిన్ను నీవు నన్ను స్పృశించవచ్చు" అని పార్వతి భర్త వున్న గదిలోకి వెళతాడు దేవదాసు.

కాసేపటికి ఆ గదిలోకి అందరూ పరిగెడతారు చీపురు కట్టలతో ఏమిటా అని పార్వతి కూడా భర్తవున్న గదిలోకి వెళుతుంది. అక్కడంతా కోలాహలంగా వుంటుంది. అయ్యగారిమీద దయ్యం పడిందని చెబుతాడు పనిమనిషి. భూత వైద్యుడు వస్తాడు. అతను రాకముందే దయ్యం వెళ్ళిపోతుంది.

తర్వాత సీన్‌లో అంటే మరుసటి రోజు 12 గంటలకు దేవదాస్ పార్వతి గదిలోకి వస్తాడు. ఈ సారి పార్వతి దేవదాస్‌ని చూడగానే వణికిపోతుంది.

"ఎందుకు పారూ అలా వణికిపోతావ్?"

"ఆత్మ అంటే యింకేమిటో అనుకున్నాను. దయ్యమటగా?"

"అవును. మీరంతా అలాగే పిలుస్తారు. అయినా దయ్యమంటే భయమెందుకు. దైవం ప్రకృతి దయ్యం వికృతి. దైవానికి భయపడని నువ్వు దయ్యాని కెందుకు భయపడాలి."

"ఏమో అదంతా నాకు తెలీదు. నీవు నా భర్తని ఆవహించడానికి వీల్లేదు పతియే సతికి ప్రత్యక్షదైవం. నీకు నా మీద ప్రేమ నిజంగా వుంటే. నీవు నా క్షేమం కోరేవాడివైతే నా నుంచి దూరంగా వెళ్ళిపో." అని ఆవేశంగా అంటుంది పార్వతి.

"సరే పారూ, అలాగే" అని "నీ సుఖమే నే కోరుతున్నా నిను వీడి అందుకే వెళుతున్నా" అంటూ పాడుకుంటూ పోతాడు దేవదాస్

"ఈనాడు నన్ను పార్వతి పొమ్మంటుందంటే దానికి కారణం నేను దయ్యం కావడమే. నేను దయ్యమెందు కయ్యాను? చావబట్టి. అవును చావబట్టే దయ్యమయ్యాను నా చావుకు కారణం తాగుడు. నాకు తాగుడు నేర్పించింది భగవాన్. అవును భగవాన్:. వాడే నేను చావడానికి. దయ్యం కావడానికి కారణం. ఒరే భగవాన్ ని పని చెప్తా" అనుకుంటాడు దేవదాస్.


తర్వాత సీన్‌లో భగవాన్ ఇంట్లో కూర్చొని బ్రాందీ సేవిస్తూ వుంటాడు. తలుపు తెరుచుకొంటుంది. దేవదాస్ లోనికొస్తాడు.

"రా బ్రదర్.... రా....రా అరె చెప్పాపెట్టకుండా భలే సడన్‌గా దిగావే. ఇప్పుడు వంట్లో తేలిగ్గా వుందా?"

"ఆఁ.... వళ్ళే తేలిగ్గావుంది గాని.... రాస్కెల్...."

"ఆఁ!! రాసుకెల్లా రాసుకెళ్ళడమేమిటి బ్రదర్."

"నోర్ముయ్ రాస్కెల్! బాధలో విషాదంలో వున్న నాకు తాగుడు నేర్పిస్తావా! తాగుడు నేర్పించింది చాలక నాని కొంపలకి లాక్కెళతావా!" నిన్ను ఏం చేస్తానో చూడు."




నర్సరీ నుండి.... 10వ తరగతి వరకు శిక్షణ!
బాల బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్స్ కలవు!!
విశ్వభారతి విద్యా నికేతన్ గుడివాడ
వ్యవస్థాపకులు: పి. శ్రీమన్నారాయణ
వరుసగా 7 సంవత్సరములనుండి మెట్రిక్ నందు 100% ఫలితములు!
ASSOCIATED Bachi
జూన్ నుండి అడ్మిషన్లు ప్రారంభం



# రసాయన వినోదం

## అగ్నిపర్వతం

మీరెప్పుడయినా అగ్నిపర్వతాన్ని చూశారా? చూల్లేదుకదూ! పోన్లెండి! చూడలేదని బాధపడొద్దు! దాన్ని- అదే లావానే మీ ఇంట్లో తయారుచేసికొని చూసి ఆనందించొచ్చు.

అమ్మో! లావా ఏమిటీ! ఇంట్లో తయారు చేసుకోవడమేమిటీ! అని భయపడుతున్నారా! ఏం భయం లేదండీ! చాలా తేలిగ్గా దాన్ని మీ ఇంట్లో చేసుకోవచ్చు.




అగ్నిపర్వతం తయారు చెయ్యడానికి కావలసిందల్లా కొద్దిగా అమ్మోనియం బైక్రొమేటు(Ammonium Bicromate) అనే రసాయన పదార్థం! ఈ అమ్మోనియం బైక్రొమేటును కొద్దిగా తీసికొని, దాన్ని ఏదయినా రాతిమీద, ఓ చిన్న పర్వతంలా తయారుచెయ్యండి! ఇప్పుడు, దాని కొనకు జాగ్రత్తగా నిప్పు అంటించి, వెనక్కు వెళ్ళండి!

వెంటనే అది "ఊసరవెల్లి"లా రంగులు మార్చుకొంటూ- పొగలతో భగభగ మండటం ప్రారంభిస్తుంది! తప్పకుండా ఈ దృశ్యం మనకు అగ్నిపర్వతాన్ని చూస్తున్న అనుభూతిని కలుగచేస్తుంది! చూశారా మరి! ఎంత తేలిగ్గా అగ్నిపర్వతాన్ని మీ ఇంటికి తీసికొని రావచ్చో- చేసి చూడండి మరి!

మరి ఇలా అగ్నిపర్వతంలా మంటలు ఎలా వస్తాయో తెలుసా! ఏముందీ చాలా సింపుల్! ఈ అమ్మోనియంబైక్రొమేటు అనే రసాయనానికి అలా మండే స్వభావం వుండటమే! అంటే దాని ధర్మాన్ని అదే ప్రదర్శిస్తుంటే, మన అనుభూతిని మనం పొందుతున్నామన్నమాట! ఇదే రసాయన వినోదం.

—ఆర్. బి. ఎస్. ప్రసాద్




"ఏడిశావ్ తాగుబోతు వెధవా! నువ్వు నన్నేం చేస్తావ్. ఉఫ్.... అంటే ఎగిరిపోతావ్. ఉఫ్....ఆ....ఏమిటి అలా గాల్లో ఎగురుతున్నావ్.... నువ్వు....నువ్వు...."

"అవునురా నేను దయ్యాన్ని. చచ్చి దయ్యమయ్యాను. నిన్నేం చేస్తానో చూస్కో. అహ్హ హ్హ హ్హ...." అని "నా పేరే దయ్యం, దయ్యం....నేనంటే అందరికీ భయ్యం.... భయ్యం...." అని పాడుకుంటూ భగవాన్ వెంటపడతాడు. పరిగెత్తి పరిగెత్తి అలసిపోతాడు భగవాన్. పాటయిపోతుంది.

"బాబ్బాబు నన్నేం చెయ్యకురా. నావలన నీకు జరిగిన అపకారమేమిటో చెప్పరా" అంటాడు భగవాన్.

"నువ్వు నేర్పించిన తాగుడు కారణంగా నేను చచ్చి దయ్యమయ్యాను. అందుకని పార్వతి నన్ను దూరంగా పొమ్మంది.

"ఓస్ యింతేనా, ఈ మాత్రం దానికే అంత విచారిస్తావెందుకు. పార్వతి పొమ్మంటే మాత్రం నీకేం నష్టంలేదు. చంద్రముఖి నీ కోసం ఎప్పుడూ ఎదురుచూస్తూనే వుంటుంది. ఆమె దగ్గరకు వెళ్లు."

"ఆఁ.. అయితే చంద్రముఖి నా కోసం ఎదురుచూస్తూవుంటుందా? అయితే ఇప్పుడే వెళుతున్నా. గుడ్ బై."

తర్వాత సీన్‌లో దేవదాస్ చంద్రముఖి ఇంట్లో అడుగుపెడతాడు. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంటుంది. నిలబడి ఇంటిని పరికిస్తున్న దేవదాస్ "స్వామీ.... స్వామీ" అనే మాటలు వినబడి ఆ గదిలోకి నడిచాడు. చంద్రముఖి మంచంమీద పడివుంది. బాగా నీరసించి నలిగిన దుస్తులతో అలంకార రహితంగా వుంది.

"స్వామీ.... స్వామీ...." చంద్రముఖి మళ్ళీ కలవరిస్తూంది.

"అమ్మీ.... అమ్మీ. వచ్చేశాన మీ. నీ కోసం వచ్చేశా నమ్మీ ఇక నిన్ను విడిచి వెళ్ళను అమ్మీ. నేను ఆ పార్వతిని ప్రేమించాను. అయినా చూశావా. పార్వతి నన్ను దూరంగా పొమ్మంది. కాని నీది అసలైన ప్రేమ అమ్మీ. ఇంత కాలం అజ్ఞానంతో నీ ప్రేమను అంగీకరించలేదు. యింక నిన్ను వదలను అమ్మీ. నిన్ను వదలను" ఆవేశంగా అన్నాడు దేవదాస్.

ఆ మాటలు వింటూ దేవదాస్‌ని చూసిన చంద్రముఖి తన కళ్ళను తానే నమ్మలేకపోయింది.

"స్వామీ.... స్వామీ.... మీరు చచ్చిపోలేదా? నిజంగానా.... మీరు బతికే వున్నారా" ఆనందంతో ఉక్కిరిబిక్కిరయింది చంద్రముఖి.

"లేదు అమ్మీ. నేను చచ్చిపోయాను. తీరని కోరికలతో మరణించిన నేను దయ్యమయ్యాను."

"ఆఁ...." ఈ మధ్యన చంద్రముఖికి హార్ట్ ఎటాక్ వస్తూంది. అసలే నీరసంగా వుంది. దేవదాస్ తాను దయ్యాన్ని అనే సరికి భయంతో ఆమె గుండె ఆగిపోయింది. అయితే ఆమె కూడా దేవదాస్‌ని తనవాడిగా చేసుకోవాలనే తీరని కోరికతోనే మరణించింది. ఆమె శరీరం నుంచి ఆత్మ పైకి లేచింది. దేవదాస్ చంద్రముఖి (ఆత్మలు) ఒకరినొకరు పెనవేసుకొని చేయి చేయి కలుపుకొని "హాయిగా హుషారుగా షికారు పోదమా" అంటూ పాడుకుంటూ రెండు ఆత్మలూ గాలిలో ఎగిరిపోయాయి.

"శుభం" వేశారు. సినిమా అయిపోయింది. సినిమా చూసిన అందరూ వెంకటశాస్త్రిని అభినందించారు. సినిమా గోల్డెన్ జూబ్లీ చేసుకొంటుందనీ నంది అవార్డు వస్తుందనీ అభిప్రాయాలు వె

బిచ్చారు.

ఉత్తమ చిత్ర బహుమతి, ఉత్తమ కథకి బహుమతి యిచ్చారు వెంకట శాస్త్రికి. ఒక పత్రికా ప్రతినిధి వెంకట శాస్త్రిని ఇంటర్వ్యూ చెయ్యడానికొచ్చాడు. నమస్కార ప్రతి నమస్కారా లయాక:

"మీరు ఈ కథని యింత బాగా ఎలా రాయగలిగారు" అన్నాడు పత్రికాప్రతినిధి.

"నేను ఈ కథ రాయాలనుకున్నాను గాని ఇంత బాగా వ్రాయగలననుకోలేదు. నేను ఈ కథనింత బాగా రాయగల్గడానికి ఓ కారణముంది. అదేమిటంటే...."

అని చెబుతూనే సినిమా తియ్యాలన్న కోరిక తీరకనే మరణించిన వెంకటశాస్త్రి ఆత్మ గాలిలో తేలుతూ అదృశ్యమై పోయింది. వింటున్న జర్నలిస్టు ముందు భయపడినా ఆనక పట్టువదలని నిర్మాత' అని వ్యాసం రాశాడు.




అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు. నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో. చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది.

లిరిల్
తాజాదనపు సబ్బు నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో

లింటాస్-LR.27-293 తె

హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి